ఆదిలాబాద్-మంచిర్యాల

నేటి దినపత్రిక

సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

బుధవారం 28 ఫిబ్రవరి,2024,పేజీలు 8






# అహింసా సిద్ధాంతానికి పునాది వేసిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహరాజ్..జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,ఫిబ్రవరి 27,సూర్య మేజర్ న్యూస్ :**

అహింసా సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపిన మహనీయుడు సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహరాజ్ అని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం సంత్ సేవాలాల్ 285వ జయంతిని పురస్కరించుకొని మందమర్రి మండలం గద్దెరాగడిలో గల శ్రీనివాస గార్డెన్స్ సమీపంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్తో కలిసి హాజరై బంజారా సంప్రదాయాల ప్రకారం ప్రత్యేక కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అందించిన సేవలు చిరస్మరణీయమని, ప్రభుత్వం సేవాలాల్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు.అహింసా సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపించారని, బంజారా జాతిని సన్మర్గంలో నడిపించేందుకు తన బోధనల ద్వారా విశేష కృషి చేశారని అన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం కోసం అనేక ఉద్యమాలు చేశారని, ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడిలు అరికట్టడం, క్షేత్రధర్మాన్ని రక్షించడం లాంటి అనేక ఉద్యమాలలో పాల్గొన్నారని తెలిపారు.సంత్ సేవాలాల్ ఆచరించిన విధానాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి









గంగారాం, సంబంధిత శాఖల అధికారులు, బంజారా సంక్షేమ సంఘం అధ్యక్షుడు సబావత్ శంకర్, సంఘం ప్రతినిధులు తదితరుల పాల్గొన్నారు.

# పెండింగ్ కేసుల పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలి

## - అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆశిష్ సాంఘ్వాన్

**నిర్మల్ ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ శాఖలలో పెండింగ్ భూ సేకరణ కేసుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మరియు ఇతర అంశాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా సెషన్స్ కోర్టులో నిర్వహించిన సమావేశంలోని వివిధ శాఖలకు సంబంధించిన అంశాలపై మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సేకరణ పెండింగ్ కోర్టు కేసులు,తీర్పు వచ్చిన కేసులకు సంబంధించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వీటితో పాటుగా నీటిపారుదల, రోడ్లు భవనాల శాఖల కు సంబంధించి ఇతర అంశాల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో లో అడిషనల్ కలెక్టర్ కిషోర్ కుమార్, డి ఆర్ ఓ గంగయ్య, నీటిపారుదల శాఖ ఎస్ ఈ సుశీల్, ఆర్ అండ్ బి అశోక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి సంస్థకు, పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలి

## - మందమర్రి జిఎం.మనోహర్





8 లో


# పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కొరకు అవసరమైన ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ హేమంత్ బొర్కడే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 27 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

రానున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ హేమంత్ బొర్కడే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ ఆర్.డి.ఓ. లోకేశ్వర్ రావుతో కలిసి గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం-2024, వచ్చే లోక్ సభ ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల కొరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి విడత పరిశీలన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ర్యాండం ప్రకారం వి. వి. ప్యాట్ల లో మాక్ పోలింగ్ నిర్వహించడం జరిగిందని, ఓటరు జాబితా పై ఏదైనా అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. జిల్లాలో ప్రజల సౌకర్యార్థం అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చర్యలు



తీసుకుంటున్నామని, ఎలాంటి పొరపాట్లు లేని సమర్థవంతమైన ఎన్నికల నిర్వహణ కొరకు సెక్టార్ అధికారులను నియమించి శిక్షణ ఇవ్వడం జరిగిందని, పెండింగ్ లో ఉన్న ఓటరు గుర్తింపు కార్డులను సిద్ధం చేసి తపాలా శాఖ ద్వారా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలను జిల్లాలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించే విధంగా రాజకీయ పార్టీలు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీ ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# జొన్న పంట చాలా పెరిగింది అమ్ముకోవడానికి ప్రభుత్వం అన్ని విధాల సహాయపడాలి...సంగేపు బోర్రన్న

**- గత రెండు,మూడు సంవత్సరాల నుండి రబి (యాసంగి) లో తెల్ల జొన్న పంటసాగుపై రైతుల ఆసక్తి**

**తలమడుగు,ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్:** తలమడుగు మండలం కేంద్రంలోని మంగళవారం రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగేపు బోర్రన్న పర్యటించారు అందులో భాగంగా మండల కేంద్రనికి చెందిన బడగరి రమాకాంత్ అనే రైతు ఈ యాసంగిలో తెల్ల జొన్న పంటని సాగుచేస్తున్న పంట పొలాన్ని జొన్న పంటకి అయినా ఖర్చుల వివరాలు మరియు తన పక్కనే ఉన్న బి. స్వామి సాగుచేస్తున్న వ్యవసాయ పంట పొలాన్ని కూడా సందర్శించి వారితో మాట్లాడడం జరిగింది. ప్రస్తుతం ఆదిలాబాద్ జిల్లాలో 1 లక్ష 55 వేల ఎకరాలలో వివిధ రకాలైన పంటలతో పాటు తెల్లజొన్న పంట గతంలో 38 వేల ఎకరాలలో సాగుచేస్తే ఈ ఏడాదిలో 62 వేల 623 ఎకరాలలో సాగుచేస్తున్నారు. మరొక కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర 3 వేల రూపాయలకంటే ఎక్కువుగా ఉండడం ద్వారా రైతులు తెల్ల జొన్న పంటపై ఆసక్తి చూపుతున్నారు మరొక పక్క కౌలు రైతులు, పోడు వ్యవసాయం చేస్తున్నా రైతులను పరిగణలోకి తీసుకొని వ్యవసాయ శాఖ వారు అమ్ముకునే సమయంలో అవకాశాలు కల్పించాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగేపు బొర్రన్న విజ్ఞప్తి చేయడం జరిగింది. సంగేపు బోర్రన్నతో పాటుఇందులో కిసాన్ మిత్ర ఫీల్డ్ కో ఆర్డినేటర్ మేకల రమాకాంత్ యాదవ్, స్వామి, నెతుల గంగన్న, రవి తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీడీవో ను సన్మానించిన బిఆర్ఎస్ మండల శాఖ

**తలమడుగు,ఫిబ్రవరి 27 సూర్య మేజర్ న్యూస్** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఎంపీడీవోల బదిలీలో తలమడుగు మండలానికి నూతన ఎంపీడీవో గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన శేఖర్ మరియు అదేవిధంగా మండలానికి నూతన ఎంపీఓ గా ఇటీవల బాధ్యతలు వినోద్ కుమార్ లను మంగళవారం రోజు బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటేష్ , బోథ్ అధికార ప్రతినిధి కిరణ్ కుమార్ నాయకులు శ్రీనివాసరెడ్డి, అబ్దుల్లా, రవికాంత్ యాదవ్, అభిరామ్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



# మున్సిపల్ చైర్మన్ హస్తగతం అవ్వాలి - ఎమ్మెల్యే బోజ్జు పటేల్

**ఖానాపూర్,ఫిబ్రవరి27, సూర్య మేజర్ న్యూస్:** ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు బుధవారం జరగబోయే ఎన్నికకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ బి ఫారం ను ఖానాపూర్ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ రాజురా సత్యంకు ఉట్నూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలో పకడ్బందీగా వ్యవహరించాలని సూచించారు.ఖానాపూర్ మున్సిపాలిటీని ఖచ్చితంగా హస్తగతం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజురా సత్యంతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ షబ్బీర్ పాషా, నాయకులు కంటం రవిలు పాల్గొన్నారు.



## తమ పట్టా తమకు ఇప్పించాలంటూ ఆర్డీవో కు వినతి పత్రం



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్:** తమ పట్టా తమకు ఇప్పించాలంటూ జాడి తిరుపతి అనే బాధితుడు మంగళవారం ఆర్డిఓ హరికృష్ణ కువినతి పత్రం సమర్పించాడు. బాధితుడు జాడి తిరుపతి మాట్లాడుతూ బెల్లంపల్లి మండలంలోని ఆకనపల్లి శివారులో మా తాతగారైన దుర్గం లస్మయ్య పేరుమీద సర్వేనెంబర్ (3 పైకి )లో 2 ఎకరాల75 సెంట్లు భూమి ఉంది.మా తాత లస్మయ్య చనిపోయాక సోమ గూడెం గ్రామానికి చెందిన ఒక ప్రజా ప్రతినిధి దుర్గం లింగయ్య అనే వ్యక్తి మీద అక్రమ పట్టా చేపించాడని బాధితుడు మొరపెట్టుకున్నాడు. ఆ ప్రజా ప్రతినిధికి అప్పుడు ఉన్న రెవెన్యూ అధికారులు సహకరించడంతో పట్టా మార్పిడి జరిగిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.1956 నుండి 2018 సంవత్సరం వరకు దుర్గం లస్మయ పేరు మీద ఉన్న భూమి 2018 సంవత్సరంలో దుర్గం లింగయ్య పేరు మీదికి ఎలా మారిందని ప్రశ్నించాడు. మాభూమి మాకు ఇప్పించాలని ఐదు సంవత్సరాల నుండి జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న పట్టించుకోవడంలేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి తమకు న్యాయం చేయకుంటే ఆర్డీవో కార్యాలయం ముందు తమ కుటుంబ సభ్యులతో ఆందోళన చేస్తామని పేర్కొన్నారు.

## అంబులెన్స్ లోనే ప్రసవం



**సిరికొండ, ఫిబ్రవరి 27 సూర్య మేజర్ న్యూస్** సిరికొండ మండలంలోని వాయి పెట్ గ్రామపంచాయితీ పరిధిలోని చింతగూడ గ్రామానికి చెందిన రుపాబాయికి మంగళవారం పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 కు సమాచారం అందించారు వెంటనే అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో ఆడ బిడ్డ జన్మించింది తల్లి బిడ్డ ను పిట్ట బొంగరం ఆసుపత్రికి తరలించినట్లు ఈఎంటిలు సురేష్, పైలట్లు గోపీనాథ్ తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్

**- బీఏ చదువుతున్న వారికి పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ తరపున విద్యా సహకారం - ప్రిన్సిపల్ డాక్టర్ టి ఎస్ ప్రవీణ్ కుమార్ చేతులమీదుగా అందజేత**

**బెల్లంపల్లి, ఫిబ్రవరి, 27 సూర్య మేజర్ న్యూస్:** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీఏ విద్యార్థులకు మంగళవారం కళాశాలలో ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేసినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ టి ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. కళాశాల పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం అధ్యాపకులు జి. మోహన్ ఆధ్వర్యంలో తయారుచేసిన బిఏ తృతీయ సంవత్సరం మెటీరియల్లు ప్రిన్సిపల్ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. అధ్యాపకుల ఆధ్వర్యంలో ఇలాంటి విద్యార్థి సహకార కార్యక్రమాలు చేపడుతుండడం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల గొప్పతనమని ప్రిన్సిపల్ డాక్టర్ టి.ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర సబ్జెక్టుల వారు కూడా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయనున్నారని తెలిపారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకుని బాగా చదువుకొని మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు.



# జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**ఆదిలాబాద్ ఫిబ్రవరి 27 సూర్య మేజర్ న్యూస్**

అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌ను తమ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. బోథ్ నియోజకవర్గంలో ఉన్న పెండింగ్ లో ఉన్న పలు రోడ్డు నిర్మాణం, చెరువుల పునరుద్ధరణ పట్ల చర్చించారు. అనంతరం ఇచ్చోడ - సోనాల రోడ్డు మార్గంలో ఉన్న ఆడేగామా కె గ్రామ అదేవిధంగా పిప్రి గ్రామంలో ఉన్న రోడ్డు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అట్టి సమస్యల పట్ల స్పందించిన కలెక్టర్ రెండు మూడు రోజుల్లో ఆ సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని అన్నట్లుగా తెలిపారు. అదేవిధంగా అడిగామా కె కుడి ఎడమ కాల్వల గురించి కూడా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వాటిని కూడా పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు.

# ఘనంగా యువజన వారోత్సవాల ముగింపు సభ

**ఖానాపూర్,ఫిబ్రవరి28, సూర్య మేజర్ న్యూస్:**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎబివిపి ఖానాపూర్ శాఖ ఆధ్వర్యంలో యువజన వారోత్సవాలు ముగింపు సభ ను ఏఆర్ఎస్ డిగ్రీ కళాశాలలో నిర్వహించుకోవడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమానికి ఖానాపూర్ ఎస్సై లింబద్రి హాజరై మాట్లాడుతూ వివేకానంద నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతుల సందర్భంగా యువజన వారోత్సవాలు జనవరి మొదటి వారంలో నిర్వహించడం జరిగిందని అన్నారు.



క్రికెట్,కబడ్డీ,వాలీబాల్, క్విజ్, ఖోఖో వ్యాసరచన పోటీలలో ఆడి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థి దశ నుండే గెలుపోటములు అలవాటు చేస్తూ గెలిచిన వారు మరింత ముందు వెళ్ళడానికి ఓడిపోయిన వాళ్ళు గెలవడం కోసం ప్రయత్నం చేయాలని యువతలో ఉన్న నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ప్రతి సంవత్సరం అవకాశం ఉంటుంది అన్నారు. ఆర్ఎస్ఎస్ జిల్లా పర్యావరణ కార్యదర్శి పడాల ప్రభాకర్ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వామి వివేకానంద ని ఆదర్శంగా తీసుకొని, ఈ యొక్క దేశం కోసం దేశభక్తి కోసం ఈ దేశం కోసం అవసరమైతే యుద్ధమస్తే పనిచేయడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ దేశంలో అనేక ఉద్యమాలలో కీలక పాత్ర పోషించి కాశ్మీర్ ప్రాంతంలో జెండా ఎగురవేయడం కానీ అస్సాం ని కాపాడటంలో కానీ, ఓటు హక్కును 18వ సంవత్సరల వయసుకు కుదించడంలో ఉద్యమం చేయడనికి విద్యార్థి పరిషత్ కీలక పాత్ర పోషించింది అని గుర్తుచేశారు. ఈ యొక్క కార్యక్రమంలో విభాగ్ ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ చంద్రగిరి శివ కుమార్, ఆర్ఎస్ఎస్ నగర ప్రచరక్ అరుణ్ , జిల్లా ఎస్ఎఫ్డీ కన్వీనర్ దుర్గ ప్రసాద్, లక్ష్మీకాంత్, సాయి ప్రణీత,బన్నీ, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుడిగా ఏఎంసి పదవికి అవకాశం కల్పించండి

## - శనిగారపు కమలాకర్

**ఖానాపూర్,ఫిబ్రవరి28, సూర్య మేజర్ న్యూస్:**

ఖానాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఈసారి ఎస్సీ



సామాజిక వర్గానికి వరించడంతో ఖానాపూర్ మార్కెట్ చైర్మన్ పదవిపై ఆశావహుల సంఖ్య రోజు రోజుకి పెరుగుతుంది. ఈ తరుణంలో ఎంఆర్పిఎస్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు గా అనేక సామాజిక ఉద్యమాలలో చురుగ్గా పాల్గొని మిలిటెంట్ ఉద్యమకారుడిగా జిల్లా వ్యాప్తంగా తన మార్క్ ని నిలబెట్టుకున్నారు శనిగరపు కమలాకర్. అయితే మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో ప్రస్తుత ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కమలాకర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడానికి కీలకంగా పనిచేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్సీ రిజర్వ్ రావడంతో ఎమ్మెల్యే అవకాశం ఇస్తే వెడమ బొజ్జు నాయకత్వంలో ఖానాపూర్ వ్యవసాయ మార్కెట్ ని అభివృద్ధి వైపుకి తీసుకెళ్తామని కమలాకర్ అన్నారు. దండోరా ఉద్యమ నేతగా అవకాశం దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# డ్రీమ్ సొసైటీ ఆధ్వర్యంలో మినరల్ బ్రిక్స్,గడ్డి విత్తనాలు అందజేత



**ఖానాపూర్,ఫిబ్రవరి28, సూర్య మేజర్ న్యూస్:**

ఖానాపూర్ మండలంలోని సత్తెనపల్లి గ్రామంలో డ్రీమ్ సొసైటీ ఆధ్వర్యంలో డెయిరీ రైతులకు మినరల్ బ్రిక్స్ మరియు బహువార్షిక గడ్డి విత్తనాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డ్రీమ్ సొసైటీ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ చిన్నయ్య మాట్లాడుతూ మినరల్ బ్రిక్స్ పశువులు వాడటం వల్ల జీర్ణ వ్యవస్థ మంచిగా జరిగి నాలుక మీద ఉన్నటువంటి చెడు బ్యాక్టీరియా బ్రిక్స్ నాకడం వల్ల వెళ్ళిపోయి, పశువులకు సూక్ష్మ దాతువులైన జింక్ కాపర్ ఐరన్ వేసవి కాలంలో లోపిస్తాయి అని, కావున దూడలకు అందే ఎత్తులో వేలాడిదీసినట్లు అయితే దూడలు నాకుతూ ఆరోగ్యంగా ఉండడానికి అవకాశం ఉంటుందని చెప్పడం జరిగింది అని అన్నారు. అదే విధంగా బహు వార్షిక గడ్డి విత్తనాల వల్ల పాలల్లో చిక్కదనం, వెన్న శాతం, దిగుబడి అధికంగా వచ్చి మంచి ధర రావడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డ్రీమ్ సొసైటీ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ చిన్నయ్య, క్లైమేట్ చాంపియన్, డెయిరీ రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి... సీఐ భీమ్

**గుడిహత్నూర్: ఫిబ్రవరి 27 మేజర్ సూర్య న్యూస్**

విద్యార్థులు చిన్నప్పటినుండే మంచి అలవాట్లు, క్రమశిక్షణతో ఉండి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఇచ్చోడ సీఐ భీమ్ అన్నారు. మంగళవారం మండలంలోని మన్నూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థులు మరియు తల్లిదండ్రులు యొక్క అవగాహన సదస్సు కార్యక్రమానికి సి.ఐ.భీమ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పిల్లలను తల్లిదండ్రులు మంచి నడివడికతో పెంచాలన్నారు. పిల్లలు రోజువారి ఏం చేస్తున్నారనేది తల్లిదండ్రులు అన్ని విధాలుగా గమనించి శ్రద్ధ వహించాలన్నారు.చెడు స్నేహాల కారణంగా విద్యార్థులు దురా అలవాట్లకు గురవుతున్నారని విద్యార్థులు చెడు అలవాట్లకు అస్సలు లోను కావద్దని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్దలు చెప్పే విషయాలను విని భవిష్యత్తులో సన్మార్గం వైపు పయనించి ఉన్నత శిఖరాలకు ఆధిరోహించాలన్నారు.పాఠశాల స్థాయి నుంచి మంచి ఉద్దేశంతో చదివి మంచి స్థాయికి ఎదిగి తమ పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలన్నారు.కార్యక్రమంలో ఎస్సై సయ్యద్ ఇమ్రాన్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులుసంతోష్ కుమార్, ఎంపిటిసి కేంద్రే జ్ఞాను మన్నూర్ మాజీ ఉపసర్పంచ్, జగన్ గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.



# ఆర్థికాభివృద్ధి సాధనలో ఆర్థిక అక్షరాస్యత ఎంతో ముఖ్యం ... జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్




**మంచిర్యాల ప్రతినిధి, 27 ఫిబ్రవరి, సూర్య మేజర్ న్యూస్**

ఆర్థికాభివృద్ధి సాధించడంలో ఆర్థిక అక్షరాస్యత ఎంతో ముఖ్యమని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తా నుండి ఐ.బి. చౌరస్తా వరకు చేపట్టిన 2కె రన్ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థికాభివృద్ధి సాధనలో ఆర్థిక అక్షరాస్యత ముఖ్యమని అన్నారు. ఆదాయంలో కొంత పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలని, ఒక నిర్దిష్ట సొమ్మును పొదుపు చేసిన తరువాత మిగతా సొమ్మును ఖర్చులకు వినియోగించినట్లయితే ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని తెలిపారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆన్లైన్ మోసాలకు పాల్పడే వారి పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని, బ్యాంక్ ఖాతా, డెబిట్ / క్రెడిట్ ఇతర బ్యాంక్ సంబంధిత ఎలాంటి సమాచారాన్ని పరిచయం లేని వ్యక్తులకు చెప్పవద్దని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలోని వై-ఫై ని ఉపయోగించి బ్యాంక్ సంబంధిత లావాదేవీలు చేయకూడదని, ఛార్జింగ్ పాయింట్ల ద్వారా మొబైల్ ఛార్జింగ్ పెట్టకూడదని, బ్యాంక్ కార్డులకు సంబంధించిన ఓ.టి.పి.లు, సి.వి.లు, ఎవరితోనూ పంచుకోకూడదని, క్రమం తప్పకుండా పొదుపు చేస్తూ ఉండాలని తెలిపారు. పబ్లిక్ ఛార్జింగ్ పాయింట్లు / పోర్టబుల్ వాల్ చార్జర్ను వినియోగించకూడదని, వీటి వల్ల వ్యక్తి వివరాలు సైబర్ నేరగాళ్ళు దొంగిలించే అవకాశం ఉంటుందని తెలిపారు. డిజిటల్ సేవలు సౌకర్యవంతంగా, సురక్షితంగానే ఉంటాయని, వినియోగించే సమయంలో మోసాలకు గురి కాకుండా, డబ్బు నష్టపోకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. బ్యాంకులో దాచుకున్న డబ్బు కాంపౌండింగ్ చక్రవడ్డీ శక్తితో వృద్ధి చేసుకోవచ్చని, పెట్టుబడి వడ్డీతో పాటు అభివృద్ధి చెందేలా చూసుకోవాలని, బ్యాంక్లలో వ్యక్తిగత అవసరాలకు, విద్యా అవసరాలకు, గృహ నిర్మాణానికి, వ్యవసాయం కొరకు, వాహన కొనుగోలుదారులతో పాటు వ్యాపార అభివృద్ధి కోసం మంజూరు చేసే రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ బ్యాంకుల అధికారులు, కళాశాలల విద్యార్థులు, సంబంధిత అధికారులు తదితరుల పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**కాగజ్ నగర్ టౌన్,27 ఫిబ్రవరి, సూర్య మేజర్ న్యూస్**

కాగజ్నగర్ పట్టణంలోని కిమ్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ప్రతి మంగళవారం కొత్తపల్లి వెంకటలక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో కంటి పరీక్ష నిమిత్తం 37 మంది హాజరు కాగా వారిలో 14 మందికి శస్త్ర చికిత్స అవసరం అని కంటి వైద్య నిపుణులు తెలిపారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అనిత మాట్లాడుతూ ఆపరేషన్ అవసరం ఉన్నవారికి లైన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని ఎవరు అధైర్య పడకుండా నియోజకవర్గంలో ఎలాంటి కంటి సమస్యలు ఉన్న ప్రతి మంగళవారం నిర్వహించే వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించుకోవాల్సిందిగా ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్తమాలజిస్ట్ వసి, గోపి సిబ్బంది పాల్గొన్నారు.



# పొదుపు చేయడం ప్రతి ఒక్కరూ అలవాటుగా మార్చుకోవాలి ... జిల్లా కలెక్టర్ హేమంత్ బొర్కడే




**ఆసిఫాబాద్ ప్రతినిధి ,27 ఫిబ్రవరి ,సూర్య మేజర్ న్యూస్**

పొదుపు చేయడాన్ని ప్రతి ఒక్కరూ అలవాటుగా మార్చుకోవాలని, ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఆర్థిక లావాదేవీల పై అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ హేమంత్ బొర్కడే అన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మార్చి 2వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ నుండి అధికారులు, విద్యార్థులతో చేపట్టిన ర్యాలీని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ హనుమంతరావు తో కలిసి జెండా ఊపి ప్రారంభించి కలెక్టరేట్ భవన సముదాయం నుండి కొమరం భీమ్ చౌక్ మీదుగా తిరిగి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో ఆర్థిక అభివృద్ధికి కొరకు పాటించవలసిన నియమాలను ప్రజలందరికీ అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పొదుపు చేయడానికి అలవాటు చేసుకోవాలని, బ్యాంకు ఖాతా నిర్వహణ, ఆర్థిక లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన క్రింద మంజూరైన 2 లక్షల రూపాయల బీమా చెక్కును కౌటాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన లబ్ధిదారు ఆడే మంజుల కు అందజేశారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు, కార్యక్రమాల ద్వారా కృషి చేస్తుందని, ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ముత్యంపేట శాఖ మేనేజర్ అజేష్ కుమార్, బ్యాంకు అధికారులు, ఐ కె పి సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

**కడెం,ఫిబ్రవరి 27,సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని కేజీబీవీ సెక్టోరల్ ఆఫీసర్ శ్రీదేవి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థుల యొక్క స్పెషల్ టెస్ట్ కు సంబంధించిన జవాబు పత్రాలను సబ్జెక్టులవారిగా పరిశీలించి ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. పదవ తరగతి ,ఇంటర్మీడియట్ విద్యార్థుల యొక్క ప్రగతిని పరిశీలించి రాబోయే పరీక్షలపై అవగాహన కల్పించడంతోపాటు ఉత్తమ మార్కులు సాధించుటకు అవసరమైనటువంటి సూచనలను ఇచ్చారు. ముఖ్యంగా పరీక్షలు అంటే భయపడవద్దని , ప్రణాళిక బద్ధంగా చదివితే పరీక్షలను సులువుగా రాయవచ్చు అని అన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థుల యొక్క ప్రత్యేకతల గురించి పరిశీలించరు. ఇందులో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# వేదం పాఠశాలలో ఘనంగా విజ్ఞాన మేళా

**బోథ్ టౌన్,ఫిబ్రవరి 27,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలోని స్థానిక వేదం పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు ముందస్తుగా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా పిల్లలు చాలా రకాల మోడల్స్ చేసి ప్రదర్శించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా చంద్రయాన్-3, సోలార్ సిస్టం, బయోగ్యాస్, అగ్నిపర్వతం, వాటర్ సైకిల్, కూరగాయలతో డిసైన్స్ మొదలగు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితులుగా బోథ్ సివిల్ కోర్ట్ న్యాయమూర్తి భూక్య హుస్సేన్,బోథ్ ఎంఈఓ భూమారెడ్డి విచ్చేయడం జరిగింది. పిల్లలకు నిత్య జీవితంలో సైన్స్ యొక్క ప్రాధాన్యత గురించి, సైన్స్ ఉపయోగం గురించి వివరించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పచ్చిపాలా సంతోష్ , ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు రాసేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలి

## - జిల్లా కలెక్టర్ హేమంత్ బొర్కడే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 27 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

వార్షిక పరీక్షలలో ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ బొర్కడే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జాతీయ బాలల హక్కుల రక్షణ కమిషన్ ఆధ్వర్యంలో పరీక్ష పై ఏర్పాటు చేసిన చర్చ, శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషన్ రాష్ట్ర బాధ్యులు దేవయ్యతో కలిసి పాల్గొని కుమ్రంభీమ్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరుగుతున్నందున ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పరీక్షలకు విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లకు లోను కాకుండా ప్రశాంతంగా హాజరయ్యే విధంగా చూడాలని అన్నారు. తల్లిదండ్రులు పరీక్షల సమయంలో విద్యార్థుల ఆరోగ్య, మానసిక స్థితిగతులను పర్యవేక్షించాలని, ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను బోధించాలని అన్నారు. విద్యార్థులు వారికి నచ్చిన ఆటలు ఆడుకునే విధంగా స్వేచ్ఛ వాతావరణం కల్పించాలని, విద్యార్థుల పట్ల కోపాన్ని ప్రదర్శించకుండా ప్రేమగా మాట్లాడుతూ వారిని పరీక్షలకు ప్రోత్సహించాలని, ఉపాధ్యాయుల పట్ల విద్యార్థులు గౌరవభావాన్ని కలిగి ఉండేలా తయారు చేయాలని తెలిపారు. విద్యార్థులను పరీక్షలకు ప్రోత్సహిస్తే వారు మరింత పట్టుదలతో సన్నద్ధమవుతారని, విద్యార్థులలోని నైపుణ్యాన్ని గుర్తించి ఆ దిశగా వారిని ప్రోత్సహించడంతోపాటు దైవభక్తిని పెంపొందించాలని తెలిపారు. విద్యార్థుల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా చర్యలు తీసుకుంటూ పరీక్షలకు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.







# ఒప్పంద, పొరుగు సేవల ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

## - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 27 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

జాతీయ ఆరోగ్య మిషన్ లో భాగంగా జిల్లాలో ఒప్పంద, పొరుగు సేవల ప్రాతిపదికన 64 పోస్టుల నియామకం కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తు ఫారం, మార్గదర్శకాల కొరకు జిల్లా వెబ్ సైట్ www.asifabad.telangana.gov.in లో సంప్రదించాలని, పూర్తి చేసిన దరఖాస్తుకు సంబంధిత ధ్రువపత్రాల నకలు ప్రతులను జతపరిచి స్వయంగా / రిజిస్టర్ పోస్టు ద్వారా స్వయం ధృవీకృతం చేసి ఈనెల 28 నుండి మార్చి 11వ తేదీ వరకు కార్యాలయ పని వేళలలో జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవనంలో గల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోస్టుల జాబ్యానికి సెలక్షన్ కమిటీ బాధ్యత వహించదని, ఇప్పటివరకు సమర్పించిన దరఖాస్తులు పరిగణలోకి తీసుకోబడవని తెలిపారు.

## లంబాడలను ఎస్ .టీ జాబితా నుండి

# తొలగించే వరకు ఉద్యమం కొనసాగిస్తాం

**బోథ్ టౌన్,ఫిబ్రవరి 27,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టులో మంగళవారం తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి హాజరు కావడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని తుడుం దెబ్బ అధ్వర్యంలో నిర్వహించిన పోరాటంలో ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండల పోలీస్ వారు తుడుం దెబ్బ నాయకుల పై పెట్టిన కేసులో భాగంగా తాము కోర్టుకు హాజరు కావడం జరిగిందని,ఈ కేసు న్యాయ పోరాటం సుప్రీం కోర్ట్ అప్పీలు అయినందున తుడుం దెబ్బ అధ్వర్యంలో సామాజిక ఆదివాసీ ప్రజా పోరాటం న్యాయ పోరాటాలను సాగించే వరకు ఉద్యమని కొనసాగిస్తామని విజ్ఞప్తి చేసున్నాం. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలి లేనియెడల జరిగే పరిణామాలను పూర్తి బాదత ప్రభుత్వాలె భరించాలి. బోథ్ జూనియర్ కోర్టు యందు ఆదివాసి అడ్వకేట్ పంద్రం శంకర్ ఆధ్వర్యంలో వాదోప వాదనలు నడుస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడప నాగేష్( తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి),కుంరం యాదవ్ రావ్ ( తుడుం దెబ్బ), పెందుర్ అమృత్ (ఎంపీపీ సిరికొండ ),కొట్నాక్ పాండు ( సిరికొండ మండల సీనియర్ నాయకులు),సర్పంచ్ లు,పెందుర్ అనిల్ (రిమ్మ ),పెందుర్ బాగువంత్ (లక్ష్మి పూర్ ) పాల్గొన్నారు.





# గ్రామ పంచాయతీలో గోల్ మాల్

**నేరడిగొండ,ఫిబ్రవరి 27,సూర్య మేజర్ న్యూస్**

నేరడిగొండ మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ అవినీతికి అడ్డగా మారింది. మండలంలోని గ్రామ పంచాయతీ ఒక కుటుంబ ఆస్తి తగదాకు కారణం అవుతుంది. హౌస్ ఓనర్,అస్సస్ మెంట్ సర్టిఫికెట్ల పై పంచాయితీ సెక్రటరీ సంతకాలు ఫోర్జరీ చేసి అస్సస్ మెంట్, ఓనర్షిప్ కొరకు ముప్పై వేల రూపాయల నుండి యాభై వేల రూపాయల వరకు దండుకుంటారు. గ్రామ పంచాయతీ వివరాల ప్రకారం షెక్ ఉమర్ భార్య షాహెద వీళ్ళకు ఇద్దరు కుమారులు చిన్న కొడుకు అయినటువంటి షెక్ సాజిద్ తన భార్య పేరు పై దొంగ సర్టి ఫికెట్లను సృష్టించి ఇంటిని తమ పేరిట రాయించుకున్నారని తల్లి తండ్రులు ఆరోపించారు. అక్రమంగా ఇంటి యజమాని దస్తావేజులను బదలి చెయ్యడంలో నేరడిగొండ గ్రామ పంచాయతీ అధికారు ప్రముఖ పాత్ర పోషించారని తెలుస్తుంది. దొంగ దస్తవెజులను తయారు చేసి దొంగ సాక్షాలను సృష్టించి యజమాన్య దస్తావేజులకు వేల రూపాయలలో దండిగా దోచుకుంటున్నారు. కష్ట కాలంలో ఉన్నప్పుడు ఆసరాగా ఉంటుందని కాయ కష్టం చేసి కొంత కొంత డబ్బును కుడబెట్టుకొని కట్టుకున్న నా ఇంటిని అక్రమంగా గ్రామ పంచాయతి సిబ్బంది యజామాన్య హక్కులను బదిలీ ఎలా చేసారని బాధితులు ప్రశ్నిస్తున్నారు. మా ఆస్తి మాకు వచ్చేవరకు ఇక్కడ నుండి జరిగేది లేదంటూ నిరసన వ్యక్తం చేస్తూ గ్రామపంచాయతీ ఎదుటె బాధపడుతూ ఏడుస్తూ కూర్చున్నరు. ఇది ఇలా ఉండగా ఈ ఘటనలో సర్పంచి, కార్యదర్శి, కారోబార్ ప్రమేయం లేకుండా ఈ ఘటన జరగదని ప్రజలు బహిరంగంగానే గుస గుస లాడుతున్నరు. ఇలాంటి సంఘటనల్లో అధికారులు చొరువ చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.




రశీదు

# బిఎస్ఎన్ఎల్ సేవలను పునరుద్ధరించాలి

## .... అస్తవ్యస్తంగా మారిన బిఎస్ఎన్ఎల్ వ్యవస్థ.

## ... సీఐటీయూ ఆధ్వర్యంలో కార్యాలయం ముందు నిరసన

**కాగజ్ నగర్,27 ఫిబ్రవరి, సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్ నగర్ పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో గల బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ముందు మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు ముంజం ఆనంద్ మాట్లాడుతూ భారత్ సంచార్ నిగం లిమిటెడ్ సేవలు ఆశించిన స్థాయిలో వినియోగదారులకు అందడం లేదని అన్నారు. బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో తరచూ నెట్వర్క్ లో అంతరాయం ఏర్పడుతుందని, దీంతో బిఎస్ఎన్ఎల్ సేవలను వినియోగిస్తున్న వినియోగదారులకు నానా అవస్థలు పడాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఇప్పటికైనా బిఎస్ఎన్ఎల్ ఉన్నతాధికారులు స్పందించి ఈ ప్రాంతంలో బిఎస్ఎన్ఎల్ సేవలను పునరుద్ధరించాలని, వినియోగదారుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో
# చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా అన్నదానం
### - గర్భిణులకు, బాలింతలకు, రోగులకు అన్నదానం

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 27,సూర్య మేజర్ న్యూస్:**

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, దేశం గర్వించదగ్గ నేత చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కోలా గోపాల్ సహకారంతో గర్భిణులకు బాలింతలకు, రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.




**ఆజాద్ స్మరణలో....**

భారతదేశ స్వాతంత్రం కోసం విప్లవ మార్గంలో ప్రయాణించి బ్రిటిష్ వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన మహోన్నత నేత చంద్రశేఖర్ తివారి స్మరణలో అన్నదానం చేయడం ఆనందంగా ఉందని భాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి తెలిపారు. ఆజాద్ గా పిలువబడిన చంద్రశేఖర్ తివారి దేశం గర్వించదగ్గ నేతల్లో ఒకరని కొనియాడారు. ఆయన మార్గం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు.

## పనికి "రాని" పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కార్యాలయ సిబ్బంది

**బోథ్ టౌన్,ఫిబ్రవరి 27,సూర్య మేజర్ న్యూస్**


బోథ్ మండల కేంద్రంలోని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కార్యాలయ సిబ్బంది గత కొన్ని రోజులుగా కార్యాలయానికి రావడం లేదు. కార్యాలయానికి తాళం వేసే ఉంటుంది. గతంలో ఈ కార్యాలయం ఇచ్చోడా వ ం ు ం డ ల ం ల ో కొనసాగగా, బోథ్ ప్రజలు తరలిపోతున్న ఆఫీసులను ఆపాలని చేసిన ఉద్యమంలో భాగంగా పంచాయతీరాజ్ కార్యాలయంను తిరిగి మూడు నెలల కిందటే బోథ్‌లో హడావుడిగా ప్రారంభించారు. తర్వాత దాని గురించి పట్టించుకోవడం మానేశారు. కార్యాలయానికి సిబ్బంది రావటం లేదనే సంగతి అధికారులకు తెలిసే చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారా? అని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.




## బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి -జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి భాస్కర్

**వాంకిడి, ఫిబ్రవరి 27,సూర్య మేజర్ న్యూస్,**

వాంకిడి. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి భాస్కర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఆవరణలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం, సఖీ కేంద్రం ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనపై అంగన్వాడీలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో అంగన్వాడీలు ప్రముఖ పాత్ర పోసిస్తున్నారని. బాల్య వివిహాలను అరికట్టడంలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆడ పిల్లలను వివక్షకు గురి కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ వ్యవస్థలో మార్పుకు కృషి చేయాలన్నారు. దీనికి ప్రతీ ఒక్కరు కంకణ బద్ధులు కావాలని సూచించారు. మహిళలు, బాలికలు రక్త హీనతకు గురికాకుండా ఉండేలా పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. లింగ వివక్షను రూపుమాపేలా అమ్మాయిలను అబ్బాలకు సమానంగా పెంచాలని అన్నారు. అనంతరం మహిళా సాధికారత కేంద్రం, సఖీ కేంద్ర సబ్యులు వారు అందిస్తున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో రెబ్కా, డిహెచ్ ఈ డబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ రాణి, ఆర్థిక నిపుణులు సాగర్, సఖి సీఏ మమత, కేస్ వర్క శ్రీనిధి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.




## యువతి,యువకులు ఉపాధి నైపుణ్యలను పెంచుకోవాలి

**బోథ్ టౌన్,ఫిబ్రవరి 27,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలో మంగళవారం యువతి యువకులకు ఉపాధి నైపుణ్య శిక్షణ గూర్చి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వివరాల్లోకి వెళితే తెలంగాణ రాష్ట్ర ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ప్రొడక్టివిటీ కౌన్సిల్ వారిచే బోథ్ నియోజకవర్గంలో ఎస్సీ,ఎస్టీ నిరుద్యోగ యువతకు స్థానిక శ్రీ అశోక్ రెడ్డి కాన్ఫరెన్స్ హాల్ -1 లో మరియు మహిళలకు అశోక్ రెడ్డి కన్వెన్షన్ హాల్ - 2 లో వేరు వేరుగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా ఉపాధి కల్పన అధికారి మిల్కా , డి.డబ్ల్యు.ఓ మామ్స్. ఏపీపీసీ కో ఆర్డినేటర్ సత్యం, శిక్షణ నిర్వహకులు జనరదన్, బీమయ్య, వెంకట లక్ష్మీ, అధికారులు యువత పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ యువత ఉపాధి అవకాశాల్ని అందుకోవాలని ఇలాంటి నైపుణ్యశిక్షణ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.





## వైకుంఠధామంలో నీళ్ల పంపులు ఏర్పాటు చేయాలి

**బెల్లంపల్లి టౌన్, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయం సమీపంలో నూతనంగా నిర్మించిన వైకుంఠ దామంలో ప్రజల సౌకర్యార్థం నీళ్ల పంపులు ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ కు బెల్లంపల్లి మున్సిపల్ 32వ వార్డు కౌన్సిలర్ నీలి కృష్ణ వినతి పత్రం అందజేశారు.




## ఉపాధి హామీ పనులను,నర్సరీని పరిశీలించిన ఎంపీడీవో వరలక్ష్మి

**వాంకిడి, ఫిబ్రవరి 27,సూర్య మేజర్ న్యూస్,**

వాంకిడి. మండలంలోని ఇందాని గ్రామ పంచాయతీ పరిధిలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను ఎంపిడివో వి.వి వరలక్ష్మి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ జాబ్ కార్డు కలిగిన ప్రతీ ఒక్కరు పనులకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఈజీఎస్ అధికారులను సూచించారు. అనంతరం గ్రామ నర్సరిని సందర్శించి వర్షకాలం నాటికి మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాలని అన్నారు. క్రమం తప్పకుండా మొక్కలకు నీరు పట్టాలని, టార్గెట్టు తగ్గకుండా మొక్కల రక్షణ చేటానిని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపివో శ్రావణ్ కుమార్, గ్రామ కార్యదర్శి దినేష్, సీనియర్ పేట్ నవీన్, తదితరులు ఉన్నారు.



## నూతన ఆలయంలో కలష ప్రతిష్టాపన

**నేరడిగొండ,ఫిబ్రవరి 27,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో కుంటాల గ్రామానికి వెళ్లే దారిలో కేజీబీవీ పాఠశాల వెనుక నూతనంగా నిర్మించిన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమం సందర్భంగా మండల కేంద్రంలో శివాలయ కలశ శోభాయాత్ర నిర్వహించారు మరియు శోభాయాత్రలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వీడిసి చైర్మన్ రవీందర్ రెడ్డి సుధాకర్ రెడ్డి ఎంపీపీ రాథోడ్ సజన్ మరియు నేరడిగొండ గ్రామస్తులు మరియు చుట్టుపక్కల ఉన్న గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సైన్స్ తోనే మానవ మనుగడ-ఫార్మసీ ప్రొఫెసర్ డాక్టర్ వీర బ్రహ్మకిషన్

**లక్షెట్టిపేట్,ఫిబ్రవరి28,సూర్య మేజర్ న్యూస్**

సైన్స్ తోనే మానవ మనుగడ సాధ్యమని తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ (టీఏఎస్.) జోనల్ సెక్రటరీ, ఫార్మసీ ప్రొఫెసర్ డాక్టర్ వీర బ్రహ్మ కిషన్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ముందస్తు 'నేషనల్ సైన్స్ డే' ను పురస్కరించుకొని "వికసిత్ భారత్ కోసం దేశీయ సాంకేతికతలు" అనే అంశంపై ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన నిత్య జీవితంలో సైన్స్ పాత్ర మరువలేనిదన్నారు. బయాలజీ, మాథమాటిక్స్, ఫిజిక్స్ మాత్రమే సైన్స్ కాదు అని, సృష్టిలో ప్రతిదీ సైన్స్ తోనే ముడిపడి ఉందనే వాస్తవాన్ని విద్యార్థులు గుర్తించాలన్నారు. ప్రకృతిలో జరుగుతున్న ప్రతి విషయం వెనుక శాస్త్రీయత దాగి ఉంటుందనేది పరిశీలన, ప్రయోగాల ద్వారానే నిరూపించవచ్చున్నారు. 'సర్ సీ వీ రామన్ ఎఫెక్ట్' భారత దేశానికి ఎంతో మంచి పేరును తీసుకువచ్చిందన్నారు. ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథంతో చదివితే ఎన్నో కొత్త ఆవిష్కరణలకు బీజం పడుతుందన్నారు. పలు రకాల ఉదాహరణలతో విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తి కలిగేలా ప్రసంగించారు. అంతకుముందు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా మాట్లాడుతూ నోబెల్ ప్రైజ్ సాధించినటువంటి సర్ సీ వీ రామన్ మన దేశానికి ఎంతో గర్వకారణమన్నారు. పరిమితమైన సౌకర్యాలతోనే ప్రయోగాలు చేసి శాస్త్రీయ దృక్పధాన్ని నెలకొల్పిన సర్ సీ వీ రామన్ నేటి యువతకు ఆదర్శమన్నారు. విద్యార్థులకు సైన్స్ ప్రయోగాలతో చదువుపట్ల మరింతగా ఆసక్తిని పెంచేలా తమ కళాశాలలో విద్యను అందిస్తున్నట్లు ఆయన వివరించారు. అనంతరం డాక్టర్ వీర బ్రహ్మ కిషన్ ను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గంగయ్య, ఐక్యూఏసి కోఆర్డినేటర్ పి సవిత, కెమిస్ట్రీ అధ్యాపకులు ఎం కుమారస్వామి మరియు ఇతర అధ్యాపక బృందం, బోధనేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## డిటిఓను కలిసిన అంబేద్కర్ యువజన సంఘ నాయకులు

**నిర్మల్, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా డిటిఓ దుర్గ ప్రసాద్ ను, ఎంవిఐ మహేందర్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా ఆయనను అంబేద్కర్ యువజన సంఘం నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటస్వామి, జిల్లా అధ్యక్షుడు రంజిత్ కుమార్, ఉపాధ్యక్షులు భూమేష్ టౌన్ ప్రెసిడెంట్ నవీన్, ప్రధాన కార్యదర్శి లింగయ్య, తదితరులు ఉన్నారు.

## వేమనపల్లి మండలంలో సీసీ రోడ్ల పనులను ప్రారంభించిన మాజీ జడ్పీటీసీ నీల్వాయి ఎంపీటీసీ ఆర్ సంతోష్ కుమార్

**వేమనపల్లి ,ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్**

వేమనపల్లి మండలంలో సిసి రోడ్లనుబెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు బెల్లంపల్లి నియోజకవర్గంలోని వేమనపల్లి మండల అభివృద్ధి నిమిత్తం సి డి ఎఫ్(నియోజక వర్గ అభివృద్ధి నిధులు) నుండి వేమనపల్లి లో పాలు సీసీ రోడ్లువేమనపల్లి మాజీ జడ్పీటీసీ నీల్వాయి ఎంపీటీసీ ఆర్ సంతోష్ కుమార్ కొబ్బరికాయ కొట్టి పనులను మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలో సిమెంటు లేని రోడ్డు లేకుండా ఉండాలని ఉద్దేశంతోటి మండల ప్రజల కల నెరవేర్చడంతోటిరోడ్లను ప్రారంభించడం జరిగిందని అన్నారువేమనపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ నీల్వాయి మాజీ సర్పంచ్ మధు కో ఆప్షన్ సభ్యులు ముజ్జు వేమనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ తోకల రామచంద్రం, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎల్లేల శేఖర్ , సమ్మయ్య, నాగేష్ , బినకారి రమేష్ , డొబ్బల సంతోష్, శంకరి, నాగేందర్, మధు , చందు, శంకరి, తిరుపతి, ఎల్లేల లచ్చన్న , ఎల్లేల లచ్చన్న, తుమ్మిడి రాజన్న, తోకల హనుమంత్, మల్లేష్, బొట్టు వెంకటి , ఎల్లేల వెంకటేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## భరత నాట్యంలో రాణిస్తున్న శ్లోక సంస్లేష

**ముధోల్,ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్**

భైంసాకి చెందిన శ్లోక సంశ్లేష అనే అమ్మాయి పిన్న వయసులోనే భరత నాట్యంలో రాణిస్తోంది. ఇటీవల జరిగిన మల్లన్న జాతరలో సోమవారం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని సాంప్రదాయ కల అయిన భరత నాట్యం చేసి అందరిని అబ్బురుపరిచింది. ఇంత పిన్న వయసులోనే అద్భుత కళారూపంతో భరత నాట్యంలో రాణించడం ఎంతో గొప్ప విషయమని ప్రోత్సాహకులు ప్రశంశిస్తున్నారు. తల్లి సుమలత, తండ్రి నరేష్ ల అమ్మాయి అయిన సంశ్లేష సాంస్కృతిక విభాగంతో పాటు చదువులో కూడా తన ప్రతిభను కనబరుస్తుందని కుటుంబ సభ్యులు ఆమె ప్రతిభ పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎంతో విభిన్నమైన భరత నాట్యంలో తమ అమ్మాయి రాణిస్తూ అందరి మెప్పులు పొందడంతో తమకు ఎంతో గర్వంగా ఉందంటున్నారు.సాంప్రదాయ కళారంగమైన భరత నాట్యంలో ముందుకు వెళ్ళడానికి అవసరమైన తోడ్పాటు అందిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.



## బెల్లంపల్లిలో బాడీ బిల్డింగ్ పోటీలు

**బెల్లంపల్లి టౌన్ ఫిబ్రవరి 27 సూర్య మేజర్ న్యూస్ :**

బెల్లంపల్లి పట్టణంలో మార్చి 3 వ తేదీన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాడీ బిల్డింగ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు బెల్లంపల్లి స్కై జిమ్ నిర్వాహకులు పన్నాల సదానందం తెలిపారు. మిస్టర్ ఐరన్ మ్యాన్ ( ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ), మిస్టర్ బెల్లంపల్లి పోటీలను స్థానిక నెంబర్ 2 గ్రౌండ్స్ లో నిర్వహించనున్నట్లు అయన తెలిపారు. ఉత్సాహవంతులైన క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొనాలని అయన తెలిపారు.వివరాలకు 9059540130 సెల్ ను సంప్రదించాలని అయన కోరారు.

## అధైర్యపడవద్దు ఎలాంటి భయాందోళనలకు గురి కావద్దు శ్రద్ధతో చదవాలి - జిల్లా విద్యాధికారి

**నిర్మల్ ఫిబ్రవరి 27,సూర్య మేజర్ న్యూస్**

ఎలాంటి భయాలకు లోను కాకుండా వార్షిక పరీక్షలకు పదో తరగతి విద్యార్థులు సంసిద్ధం కావాలని నిర్మల్ జిల్లా విద్యాధికారి రవీందర్ రెడ్డి అన్నారు. మంగళవారం నిర్మల్ ని ఆదర్శనగర్ ప్రభుత్వ బాలికల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. రాబోయే వార్షిక పరీక్షలకు ప్రణాళిక బద్ధంగా చదివి 100% ఉత్తీర్ణత సాధించాలన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో ఉద్యమ నేత- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుకి దరఖాస్తు అందజేత

**ఖానాపూర్, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్:**

ఖానాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఈసారి ఎస్సీ సామాజిక వర్గానికి వరించడంతో ఖానాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిపై ఆశావహుల సంఖ్య రోజు రోజుకి పెరుగుతుంది. అయితే నేపథ్యంలోనే ప్రాధాన్యత కలిగిన మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఉద్యమ కారుడిగా, ఎమ్మార్పీఎస్ నిర్మల్ జిల్లా అధ్యక్షులుగా అనేక సామాజిక ఉద్యమాలలో చురుగ్గా పాల్గొన్న కడెం మండల వాసి శనిగారపు కమలాకర్ కే కేటాయించాలని పలువురు నాయకులు అభిప్రాయాలు తెలుపుతున్నారు.మిలిటెంట్ ఉద్యమకారుడిగా జిల్లా వ్యాప్తంగా తన గుర్తింపుని నిలబెట్టుకున్న కమలాకర్ ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ప్రస్తుత ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న కమలాకర్ ఖానాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడానికి కీలకంగా పనిచేశారు. అయితే ఖానాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సీ రిజర్వేషన్ రావడంతో తనకు అవకాశం కల్పిస్తే ఎమ్మెల్యే వెడమ బొజ్జు నాయకత్వంలో ఖానాపూర్ వ్యవసాయ మార్కెట్ ని మెరుగైన అభివృద్ధి వైపుకి తీసుకెళ్తామని అంటున్నారు. దండోరా ఉద్యమ నేతగా అవకాశం దక్కుతుందని కమలాకర్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## మూఢనమ్మకాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి -పెంబి ఎస్సై హన్మాండ్లు

**పెంబి, ఫిబ్రవరి 27,సూర్య మేజర్ న్యూస్:**

సమాజంలో పేరుకుపోతున్న మూఢనమ్మకాలను ప్రజలు నమ్మకూడదని పెంబి ఎస్సై హన్మాండ్లు అన్నారు. మంగళవారం మండలంలోని పెంబి తండా గ్రామం లో సమావేశం ఏర్పాటు చేసి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అందరు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వాహన ధ్రువ పత్రాలు కలిగి ఉండలని, వాహన చోదకులు హెల్మెట్ పెట్టుకోవాలని తెలిపారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని గుర్తు తెలియని వ్యక్తులకు వివరాలు తెలుపకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి లో మిగిలిన ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి ఏరియాలో ఖాళీగా ఉన్న ఆఫీస్ అటెండెంట్, రికార్డ్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి మంగళవారం ఏరియా జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో దరఖాస్తు చేసుకున్న ఇంటర్నల్ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి అధికారులు మాట్లాడుతూ ఆఫీస్ అటెండెంట్ (టి అండ్ ఎస్ గ్రేడ్ హెచ్) రెండు పోస్టులకు గాను 33 మంది ఇంటర్నల్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 30 మంది అభ్యర్థులు హాజరయ్యారని, ముగ్గురు అభ్యర్థులు గైర్హాజరయ్యారు తెలిపారు. అదేవిధంగా రికార్డ్ అసిస్టెంట్(టి అండ్ ఎస్ గ్రేడ ఈ) రెండు ఉద్యోగాలకు నలుగురు ఇంటర్నల్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా నలుగురు హాజరయ్యారన్నారు. హాజరైన అభ్యర్థులందరికీ ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులను ఎంపిక చేస్తామని సెలక్షన్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెలెక్షన్ కమిటీ సభ్యులు ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఐఈడీ డీజీఎం రాజన్న, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డివైపిఎం సత్యబోస్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్.**

ఐదేళ్ల లోపు పిల్లలందరికీ కచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలని ప్రభుత్వ వైద్యాధికారులు రమేష్, మానస లు కోరారు. మందమర్రి పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మండల స్థాయి పల్స్ పోలియో పై ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్, ఎంపిఓ బి బీరయ్య, పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు, క్యాతన్ పల్లి పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ మురళి కృష్ణ, ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ రమేష్, డాక్టర్ మానస లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలియో మోతాదును ప్రతిసారి ఇవ్వాలని, పిల్లలకు రక్షణ కల్పించడంలో అలసత్వం చేయరాదని సూచించారు. మార్చి 3 న పల్స్ పోలియో దినోత్సవాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని, మార్చి 3 నుంచి 5 తారీకు వరకు పట్టణంలో ఏర్పాటు చేసిన 36 బూత్ లు, రద్దీ ప్రదేశాల్లో, మొబైల్ టీంల ద్వారా తిరుగుతూ పిల్లలకు పోలియో చుక్కలు వేస్తామని, మిగిలిన రెండు, మూడు రోజులలో ఇంటింటికి వైద్య సిబ్బంది వెళ్లి మొదటి రోజు పోలియో చుక్కలు వేసుకోకుండా మిగిలిపోయిన పిల్లలకు వేస్తారని తెలిపారు. 0-5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తల్లిదండ్రులకు, ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిహెచ్ఓ గంగాధర్, సిఓ సురేఖ, ఏఎన్ఎం లు,ఆశా కార్యకర్తలు, అంగన్వాడీలు, మెప్మా ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థకు, పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలి

## - మందమర్రి జిఎం మనోహర్

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్.**








సింగరేణి పాఠశాలలో విద్యను అభ్యసించిన ఎంతో మంది విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగారని, వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి, జీవితంలో పైకి ఎదిగి సింగరేణి సంస్థకు, పాఠశాలకు, వారి తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ అన్నారు. మందమర్రి పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం పాఠశాల 49వ వార్షికోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరియా జిఎం ఏ మనోహర్, సింగరేణి సేవాసమితి ఏరియా అధ్యక్షురాలు ఏ సవిత మనోహర్, ఏరియా ఎస్ఓటు జిఎం ఏ రాజేశ్వర్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిఎం ఏ మనోహర్ మాట్లాడుతూ కార్మికుల కుటుంబాల సంక్షేమానికి సింగరేణి యాజమాన్యం ఎంతగానో కృషి చేస్తుందని, సింగరేణి కార్మికులతో పాటు పరిసర గ్రామాల పిల్లలకు ఉన్నతమైన విద్యను అందించేందుకు సింగరేణి యాజమాన్యం అవకాశం కల్పించిందని తెలిపారు. ఎంతో ఘనత చరిత్ర కలిగిన పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని, ఇదేవిధంగా ముందుకు సాగుతూ మరింత మంది విద్యార్థులకు దారి చూపించి వారిని ప్రయోజకులు కావలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థుల చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఇటీవల నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె పురుషోత్తం, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి డ్రామా పోటీలలో ద్వితీయ స్థానంలో నిలిచిన కడ్తాల్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు

**సోన్, ఫిబ్రవరి 27 సూర్య మేజర్ న్యూస్:**

రాష్ట్రస్థాయి ఆంగ్ల భాష ఉపాధ్యాయ సంఘం ఏల్టా ఆధ్వర్యంలో హైదరాబాదులో ఇటీవల జరిగిన డ్రామా పోటీలలో కడ్తాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం సంపాదించారు.



ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. పాఠశాలలో గైడ్ టీచర్ శైలజ రాష్ట్రస్థాయిలో విద్యార్థులు ప్రతిభ కనబరచడానికి విశేషంగా కృషి చేశారు. మొదటగా జిల్లా, ఉమ్మడి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సంపాదించిన ఈ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలోనూ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచారు. రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సంపాదించిన విద్యార్థులను, గైడ్ టీచర్లను జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవిందర్ రెడ్డి, ఎల్టా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కడార్ల రవీంద్ర, భూమన్న యాదవ్ లతో పాటు ఎల్టా టీం సభ్యులను అభినందించారు.

# ఆర్కేపి ఓసిపి తోటి ఉద్యోగుల ఔదార్యం

## - సుధాకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్.**

అనారోగ్యంతో బాధపడుతూ, ఉన్న ఇల్లు కూలిపోయి, నిలువ నీడ లేకుండా బాధపడుతున్న గుజ్జ సుధాకర్ కుటుంబానికి సింగరేణి ఏరియాలోని ఆర్కేపి ఓసిపి ఉద్యోగులు అండగా నిలిచి ఔదార్యం చాటారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని ఆర్కె 4 గడ్డ ప్రాంతంలో నివసించే గుజ్జ సుధాకర్ గత ఆరు సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతుండగా, వారు నివసించే ఇల్లు సైతం ఇటీవల కూలిపోయింది. విషయం తెలుసుకున్న ఓసిపి అధికారులు, ఉద్యోగులు మానవతా దృక్పథంతో బుధవారం సుధాకర్ సతీమణి గుజ్జ మధునక్క 18 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓసిపి ప్రాజెక్ట్ అధికారి ఎం గోవిందరావు, మేనేజర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ ఇంజనీర్ పి మహీంధర్, ఏఐటీయూసీ రామకృష్ణాపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఏ ఆంజనేయులు, ఓసిపి అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్లనున్న ఆర్కేపి ఓపెన్ కాస్ట్ మేనేజర్ ను ఘనంగా సన్మానం

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి డివిజన్ పరిధిలోని ఆర్కేపి ఓపెన్ కాస్ట్‌లో మేనేజర్‌గా విధులు నిర్వహించిన వెంకటేశ్వర్లు ఇందారం ఐకే1ఏ గని, ఓపెన్ కాస్ట్ మేనేజర్ గా బదిలీపై వెళ్లనున్న సందర్భంగా ఆయనను బిఆర్ఎస్ పట్టణ ఇంచార్జ్ గాండ్ల సమ్మయ్య ఘనంగా శాలువాలతో సత్కరించి మిఠాయి తినిపించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ.. మేనేజర్ వెంకటేశ్వర్లు ఓపెన్ కాస్ట్ లో విధులు నిర్వహించిన సమయంలో నిబద్ధతగా పనిచేస్తూ కార్మికుల సంక్షేమ కోసం కృషి చేసేవాడని, విధులు నిర్వహించే కార్మికుల పట్ల ఎప్పటికప్పుడు సేఫ్టీ సూచనలు అందిస్తూ బొగ్గు ఉత్పత్తి సాధించే దిశగా పనిచేసేవాడని అయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు, ఓసీ రక్షణ అధికారి రామరాజు వెల్ఫేర్ ఆఫీసర్ వెల్ఫేర్ ఆఫీసర్ వంశీ,కౌన్సెలర్ రేవల్లి ఓదెలు, ఏఐటీయూసీ ఫిట్ సెక్రెటరీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## పలు గ్రామాలలో చేతి వృత్తుల వారికి చేయూత అందించే దిశగా రుణాలు మంజూరు చేసిన తెలంగాణ గ్రామీణ బ్యాంక్

**నిర్మల్ ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ గ్రామీణ బ్యాంకు నిర్మల్ ప్రాంతీయ కార్యాలయం వడ్యాల్, అనంతపేట శాఖల అధ్వర్యంలో గల గ్రామాలలో నివసించే చేతి వృత్తుల వారికి 25 మందికీ ఈ రోజు లక్ష్మణ చాంద మండలం వడ్యాల్ లో రుణాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ డి.వి.ఎస్. రామారావు మాట్లాడుతూ, చేతి వృత్తుల వారు కళా నైపుణ్యాలని పెంపొందించుకుంటూ మెరుగైన నాణ్యమైన వస్తువులను తయారు చేయాలని, మార్కెటింగ్ సౌకార్యాలు పెంపొందించుకోవాలని, ఆర్థికంగా ఎదగాలని కోరుకుంటూ ఋణాలు మంజూరు చేస్తున్నామని, ప్రజలు కూడా వారికి సహాయ సహకారాలు అందిస్తూ ఉత్పత్తి చేసిన వస్తువులను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామీణ బ్యాంక్ మేనేజర్ అజయ్, బ్రాంచ్ మేనేజర్లు రాజశేఖర్ రెడ్డి, రామ మహేశ్వర్ రెడ్డి, సందీప్ సింగ్, ఆయా బ్రాంచీల ఫీల్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

